TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 15 సోమవారం, ఫిబ్రవరి 09, 2026, పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

# భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి



**జయశంకర్-భూపాలపల్లి, ఫిబ్రవరి 08:** జీవిత కాలం పని చేసినా ఒక్కొక్కసారి పార్టీ టికెట్ రాదని.. అలా వస్తే అదే పెద్ద గుర్తింపు అని భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ బీ ఫారం వస్తే గెలుస్తామన్న వాతావరణం భూపాలపల్లిలో ఉందని వారికి తెలిపారు. ఆదివారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ.. టికెట్ రాని వాళ్లకు ఆవేదన ఉంటుందన్నారు. వారితో సమన్వయం చేసుకొని పోవాలంటూ అభ్యర్థులకు సూచించారు. టికెట్ కోసం పోటీపడిన వాళ్లను నిర్లక్ష్యం చేయట్నద్దంటూ హితవు పలికారు.టికెట్ రాని వాళ్లను పార్టీ వదిలేయదని.. వాళ్లకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని వివరించారు. ఓటర్లను ఒకటికి నాలుగు సార్లు కలవాలని అభ్యర్థులకు స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం కలిగించిన వాళ్లకే ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అడగాల్సి ఉందన్నారు. కార్యకర్తల కోసం నాయకులు కష్టపడాల్సి ఉందని చెప్పారు. పార్టీని గెలిపించుకొని పనులు చేయించుకోవాలని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలంటూ అభ్యర్థులను ఆదేశించారు. పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేసే బాధ్యత తనదని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సభలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతోపాటు స్థానిక ఎంపీ పాల్గొన్నారు.అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో.. : ఎమ్మెల్యే గండ్రభూపాలపల్లి జిల్లా పోతుందంటూ మున్సిపల్ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్ అభ్యర్థులు అబద్ధాలు చెబుతున్నారంటూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మండిపడ్డారు. అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో అని ఆయన ఎద్దేవా చేశారు. పాత రేషన్ కార్డులో పేర్లు ఎక్కించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల్లో సుమారు 200మంది డిస్మిసయ్యారని వారికి తిరిగి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని స్పష్టం చేశారు.మహిళలను కోటీశ్వరులు చేయడమే సీఎం రేవంత్ లక్ష్యం: ఎంపీ కడియం కావ్యకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని వరంగల్ ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. అలాగే భూపాలపల్లికి రైల్వే లైన్ కావాల్సి ఉందన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వంలో ఉన్న వారికి ఓటు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.కొత్త భూభారతి చట్టంలో భూ సమస్యలు ఉండవు: మంత్రి పొంగులేటిసన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏప్రిల్‌లో కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని 2వ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభిస్తామన్నారు. అర్హులైన పేదవారికి 100 శాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతంలో చాలా చోట్ల భూములకు సరైన పత్రాలు లేవని తెలిపారు. కొత్త భూభారతి చట్టం ప్రకారం ఎటువంటి భూ సమస్య లేకుండా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మీకు సంక్షేమ పథకాలు అందజేయడం వల్లే సర్పంచ్ ఎన్నికల్లో 68 శాతానికి పైగా గెలిచారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.

# భారత్ - మలేషియా నవశకం

## కీలక రంగాలపై ఇరు ప్రధానుల ఒప్పందాలు



**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ మలేషియాలో రెండో రోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మలేషియా ప్రధాని ఇబ్రహీంతో చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ అంశాలపై ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. పలు కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. భారత్-మలేషియా మధ్య సంబంధాలు ప్రత్యేకమైనవని వ్యాఖ్యానించారు. టూరిజంలో పరస్పర సహకారం..డిజిటల్, బయోటెక్, ఐటీలో పరస్పర పెట్టుబడులు పెరిగాయని వివరించారు. టూరిజంలో పరస్పర సహకారం కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీల్లో పరస్పర సహకారంపై ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. సెమీకండక్టర్లు, ఆరోగ్యం, ఆహార భద్రత రంగాల్లో ఒప్పందాలు జరిగాయని వివరించారు. ఉగ్రవాద నిర్మూలనకు రెండు దేశాలు కలిసి సంయుక్తంగా పనిచేస్తాయని ప్రకటించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి, శాంతికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రపంచ వృద్ధి, వాణిజ్యానికి ఇండో-పసిఫిక్ ప్రాంతం కీలకమని చెప్పుకొచ్చారు.ఉగ్రవాదంపై రాజీ పడే ప్రసక్తే లేదు..ఈ వేదికగా ఉగ్రవాదం మీద పోరుపై భారత్ వైఖరిని మరోసారి ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం మీద పోరుపై భారతదేశ సందేశం స్పష్టంగా ఉందని తెలిపారు. ద్వంద్వ ప్రమాణాలు లేవని.. రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పుకొచ్చారు. శాంతి కోసం చేసే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టడం, నిఘా భాగస్వామ్యం, సముద్ర భద్రతలో భారత్ - మలేషియా మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా

# సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా



**మెదక్ జిల్లా:** అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా.. సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా అని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. మెదక్ జిల్లా సదాశివపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. సదాశివపేటలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని అనిపిస్తోందని అన్నారు. రెండున్నరేళ్లలో రేవంత్ సర్కార్ చేసిందేమీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. భార్యకు బస్సు ఫ్రీ ఇచ్చి.. భర్తకు డబుల్ టికెట్ ఇచ్చాడని అన్నారు. ఏం మంచి పని చేశామని ఓట్లు వేయమని అడుగుతారని ప్రశ్నించారు. రేవంత్ నోటి వెంట బూతులు తప్ప మంచిమాటలు రావడం లేదని మండిపడ్డారు. రూ.4వేల పింఛన్ ఇవ్వలేదు.. ఒక్కొక్కరికీ రూ.52వేలు బాకీ పడ్డారని అన్నారు. అవ్వాతాతలు మీకు ఇవ్వాల్సిన బాకీ డబ్బులు రూ.52 వేలు ఇవ్వాలని నిలదీయాలని సూచించారు.సదాశివపేట, సంగారెడ్డిలో మంచి ఆస్పత్రులు కట్టామని హరీశ్‌రావు తెలిపారు. బిడ్డ పుడితే రూ.13 వేలు ఇచ్చి అంబులెన్స్‌లో జాగ్రత్తగా ఇళ్ల వద్ద దించామని పేర్కొన్నారు. సదాశివపేటలో మంచినీటి కష్టాలు తీర్చింది కేసీఆర్ అని తెలిపారు. కల్యాణలక్ష్మీ కింద ఆడబిడ్డల పెళ్లి రూ.లక్ష ఇచ్చామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తులం బంగారం ఇస్తానని చెప్పిండని.. ఇంతవరకూ ఇచ్చిండా అని ప్రశ్నించారు. ఏ ఒక్కరికైనా తులం బంగారం వచ్చిందా అని నిలదీశారు.డబ్బులు ఇచ్చి కాంగ్రెసోళ్లు ఒట్టు పెట్టించుకుంటారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెసోళ్లు రూ.5వేలు ఇచ్చిండ్రు.. ఓటు మాత్రం కారుకు వేస్తానని ఓ వృద్ధురాలు చెప్పిందని పేర్కొన్నారు. 50 పడకల ఆస్పత్రి కట్టామని.. కొత్త బస్టాండ్ కూడా కట్టించామని చెప్పారు. సదాశివపేటలో రూ.250 కోట్ల అభివృద్ధి చేపట్టామని తెలిపారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గోసపడదామా అని ప్రశ్నించారు. గొర్రె పిల్లల పథకం, చేప పిల్లల పథకం బంద్ అయ్యిందని చెప్పారు. కేసీఆర్ కిట్ బంద్.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయ్యిందని అన్నారు. కేసీఆర్ పథకాలన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డి బంద్ పెడుతున్నాడని తెలిపారు. అన్ని పథకాలు బంద్ పెట్టి గోసపెడుతున్న రేవంత్‌కు ఓట్లేద్దామా అని ప్రశ్నించారు.కాంగ్రెసోళ్లు బట్టేబాజ్ మాట్లాడుతుండ్రు అని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక స్పెషల్ ప్యాకేజీ తెచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సదాశివపేట సమస్యలన్నీ బాగు చేయించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. కేసీఆర్ హయాంలో మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. బస్తీ దవాఖానాలు, వీధిలైట్లు, రోడ్లు, పార్కులు ఏర్పాటు చేశామని తెలిపారు. హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్ల స్మశానవాటికలకు రూ.5 ఎకరాల చొప్పున ఇచ్చామని పేర్కొన్నారు. పట్టణాల్లో చెత్త ఎత్తని ముఖ్యమంత్రి, చెత్త మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. లాగుల తొండలు వదులుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంట.. గుడ్లు పీకి గోటీలాడుతా అని అంటున్నారని తెలిపారు. ఇలాంటి భాషనా ఓ ముఖ్యమంత్రి మాట్లాడేదని మండిపడ్డారు.బీసీ, ఎస్సీ, ఎస్టీలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలను మోసం చేసిండని హరీశ్‌రావు మాట్లాడారు. ఏ ఒక్కరినీ వదలకుండా అన్ని వర్గాలనూ మోసం చేసిండని మండిపడ్డారు. డిక్లరేషన్లు మరిచిపోయిండు అని.. బూతుల డిక్లరేషన్లు చేసిండని తెలిపారు. ఈ బూతుల ముఖ్యమంత్రి ఓటుతో గట్టి బుద్ధి చెప్పాలని సూచించారు. చెత్త మాటలు వద్దు.. అభివృద్ధి కావాలంటూ ఓటుతో తెలియజెప్పాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ గెలిపించుకోండని.. మీ సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత నాది అని స్పష్టంచేశారు.

# నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదల రిజిస్ట్రేషన్లు ప్రారంభం





**హైదరాబాద్ :** వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్-యూజీ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. దేశం లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులు, బీవీఎస్సీ, ఏహెచ్, బీహెచ్ఎంఎస్‌తోపాటు బీఎస్సీ నర్సింగ్ (ఎమ్మెన్నెస్) వంటి కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తారు.నేటి నుంచి నీట్ రిజిస్ట్రేషన్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తమ సైట్ లో ప్రారంభించింది. దరఖాస్తు చేసుకోవచ్చు. అంటే వచ్చే మార్చి 8, రాత్రి 9 గంటలవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అలాగే ఫీజు చెల్లించేందుకు అదే రోజు రాత్రి 11.50 గంటల వరకు అవకాశం ఉంది. అప్లికేషన్లలో పొరపాట్లు సరిదిదుకునేందుకు మార్చి 10-12 వరకు అవకాశం ఉంది. మే 3న, ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.

# అది అభయహస్తం కాదు భస్మాసుర హస్తం



**వికారాబాద్ జిల్లా :** ఉద్యోగాల పేరుతో యువతను కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇందిరా చౌక్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల్ని మోసం చేశారని మండిపడ్డారు.వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. రేవంత్ పాలనలో యూరియా కష్టాలు తప్పడం లేదని అన్నారు. చెప్పులు క్యూలైన్లలో పెట్టి ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత లేదని మండిపడ్డారు. రైతుబంధు అడిగితే.. లాగులో తొండలు విడుస్తానని అంటున్నాడని విమర్శించారు.రెండున్నరేళ్లుగా సంక్షేమాభివృద్ధి లేక ప్రజలు గోసపడుతున్నారని తెలిపారు. బతుకమ్మ చీర లేదు.. కేసీఆర్ కిట్ లేదని విమర్శించారు. ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని బోగస్ మాట చెప్పిండని మండిపడ్డారు. ఫిబ్రవరి 8వ తేదీకి కూడా రైతుబంధు పడలేదని తెలిపారు. వృద్ధులకు రూ.4వేల పింఛన్ ఇస్తామని మోసం చేశాడని అన్నారు. అత్తకు, కోడలికి ఇద్దరికీ రూ.2500 ఇచ్చిండా అని ప్రశ్నించారు. తులం బంగారం, రూ.4వేల పింఛన్, విద్యా భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, స్కూటీలు ఇస్తామని అనేక హామీలు ఇచ్చిండని అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలు నమ్మి ప్రజలు మోసపోయిందని అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపి అభయహస్తం చూపారని.. అది అభయహస్తం కాదని.. భస్మాసుర హస్తమని అన్నారు. హామీలపై నిలదీస్తే కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడమని స్పష్టం చేశారు. 420 హామీలు అమలయ్యే దాకా ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో అబద్ధాలాడి అయినా గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. మొదటిసారి మోసం చేస్తే తప్పు ఎదుటి వారిదవుతుంది.. రెండోసారి మోసపోతే తప్పు మనది అవుతుందని అన్నారు.

# మార్చి 31 కల్లా నక్సలిజానికి చెల్లుచీటీ



**రాయ్‌పూర్:** వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో కేంద్రం చేపట్టిన వ్యూహం సత్ఫలితాలను ఇస్తోందని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. మరి కొద్ది వారాల్లో కేంద్రం ప్రకటించిన గడువు ముగుస్తుండటంతో రాయ్‌పూర్‌లో అమిత్‌షా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. అనంతరం ఆ వివరాలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలియజేశారు.నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో అదివారంనాడు సమీక్షా సమావేశం జరిపినట్టు అమిత్‌షా తెలిపారు. సెక్యూరిటీ టీమ్‌లను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీలు వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్టు చెప్పారు. మార్చి 31వ తేదీలోగా దేశంలో నక్సలిజాన్ని సంపూర్ణంగా నిర్మూలిస్తామని వివరించారు.రాయ్‌పూర్ అటల్ నగర్‌లోని ఒక హోటల్‌లో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ (అంతర్గత భద్రత) తదితరులు పాల్గొన్నారు. సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్స్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# జీవితం సూటిగా సాగదు- ఫ్లెక్సిబుల్‌గా ఉండి పట్టుదలతో ముందుకు వెళ్లండి'

## - జెన్‌జీకి రాహుల్ గాంధీ సందేశం



**న్యూ ఢిల్లీ :** నేటి యువత జీవితంపై అతిగా ఒత్తిడి పడాల్సిన అవసరం లేదన్నారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. జీవితం ఎప్పుడూ ఒకే దారిలో సూటిగా సాగదని అభిప్రాయపడ్డారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆలోచనలు మార్చుకుంటూ, పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చుని జెన్‌జీకి సందేశం ఇచ్చారు. ఆదివారం దిల్లీలో యూఏఈకి చెందిన ఎన్ఆర్ఐ జెన్‌జీ విద్యార్థులతో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా సమా వేశమయ్యారు. యువత అడిగిన ప్రశ్నలకు ఆయన నేరుగా, ఎలాంటి ఫిల్టర్లు లేకుండా సమా ధానాలు ఇచ్చారు.ఆ సంభాషణకు సంబంధించిన వీడియోను తన యూట్యూబ్ ఛానల్‌లో పంచు కున్నారు. విద్యార్థులతో చర్చలో నేటి యువత ఎదుర్కొంటున్న ఒత్తిడులు, భవిష్యత్‌పై అనిశ్చితి, కెరీర్ ఎంపికలపై సందేహాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. కెరీర్‌తో పాటు ప్యాషన్‌ను ఎలా స్వేచ్ఛగా ఆలోచించడానికి, మాట్లాడడానికి ధైర్యం ఎలా పెంపొందించుకోవాలి ఇతరుల విమర్శలు, జడ్జ్‌మెంట్‌ను ఎలా ఎదుర్కోవాలి? వంటి ప్రశ్నలను విద్యార్థులు ముందుంచారు.వారిలో చాలామంది తమకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉందని, ఇతరులు ఎలా చూస్తారోనన్న భయం వెంటాడుతోందని తెలిపారు. దీనిపై స్పందించిన రాహుల్ గాంధీ, సమాజం మనపై లేబుల్స్ వేయడానికి ప్రయత్నిస్తుందని, కానీ మన అసలైన వ్యక్తిత్వాన్ని మనమే నిర్ణయించుకోవాలని సూచించారు. "ప్రపంచం మీకు మీరు ఎవరో చెబుతుంటుంది. కానీ మీకు మీరు నిజాయితీగా ఉండటం ముఖ్యమైంది" అన్నారు.

## దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ విద్యార్థుల

# అస్వస్థతపై సీఎం సీరియస్



**అమరావతి, ఫిబ్రవరి 8:** ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం దేవరపల్లి గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో (హాస్టల్) విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులతో (ఆదివారం) అమరావతిలో సమీక్ష నిర్వహించిన ఆయన, రేపటిలోగా (ఫిబ్రవరి 9) సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.సీఎం సమీక్ష ఆదేశాలుఅమరావతిలోని సచివాలయంలో అధికారులతో ఈ ఘటనపై సమీక్షించిన సీఎం చంద్రబాబు, విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. 'హాస్టళ్లలో విద్యార్థులకు ఏమైనా జరిగితే ముందుగా సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి, తర్వాతే మిగతా విషయాలు చర్చిస్తాను' అని ఆయన హెచ్చరించారు. రేపటిలోగా ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆహార నాణ్యత, హైజీన్, వంట సిబ్బంది పర్యవేక్షణపై వివరణాత్మక విశ్లేషణ కావాలన్నారు. నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు (సస్పెన్షన్, డిపార్ట్‌మెంటల్ ఇన్వెస్టిగేషన్) తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# సర్పంచ్ లు..బంజారా సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

**- తెలంగాణ గొర్ సిక్వాడి రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్..**

**- గోర్ సేన, గోర్ సిక్వాడి ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు ఘన సన్మానం..**

న్యూ శాయంపేట, ఫిబ్రవరి 8:

ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్లు ఘోర సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విధంగా పనిచేస్తూ.. జాతి చరిత్రను ప్రపంచానికి చాటేలా ఉండాలని గోర్ సిక్వాడి రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్ అన్నారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో.. ఇటీవల వరంగల్ జిల్లాలో ఎన్నిక కాబడిన సర్పంచ్ లు 121 మంది ని, ఉపసర్పంచ్,కార్యదర్శులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోర్ బంజారా కు చెందిన సర్పంచ్ ఉప సర్పంచ్లు బంజారా జాతిని.. మన సంస్కృతి సంప్రదాయాలను.. ప్రపంచానికి చాటిని చెప్పాలా కృషి చేయాలి అన్నారు. ఐదేళ్లపాటు.. సర్పంచ్ లే గ్రామ మొదటి పౌరులని.. అధికారుల సహాయంతో.. తండాలను గుడాలను అభివృద్ధి చేసుకోవాలని, సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా తండాలలో.. సేవాలాల్ మహారాజ్ జయంతి, శీతల పండుగ తీజ్ పండుగలను ఘనంగా నిర్వహించాలని.. సెలవు తెలంగాణ రాష్ట్రంలో సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హాసాభి హాట్య నాయక్, రాయిసిన అధ్యక్షులు మల్సూర్ నాయక్, విచారి దళ్ అధ్యక్షులు పరశురాం, మీడియా వింగ్ అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్, గోర్ సిక్వాడి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ నుండి రాము నాయక్, రాగ్య నాయక్, వాలియా నాయక్ మహేశ్వర రాథోడ్,గోర్ సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మహేందర్ నాయక్, రామ్ దాన్ నాయక్,మాలోతు నాను నాయక్, బానోతు వెంకన్న నాయక్ కార్యదర్శులు యాకుబ్ నాయక్,సాయిరాం, ధర్మాణి బాయి కమిటీ, రాణి బాయి, సోనాబాయి, స్వర్ణభాయి సర్పంచులు ఉప సర్పంచ్లు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు





# ఆశీర్వదించండి అండగా ఉంటా ఎస్.వి.ఆర్.కె. ఆచార్యులు

మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ: ఫిబ్రవరి 8,

మున్సిపాలిటీ 39వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి ఎస్వీఆర్కే ఆచార్యులు ప్రచారం హోరెత్తింది.ప్రజల నుంచి విస్తృత స్పందన లభించడంతో ప్రచారం మొత్తం ఉత్సాహంగా సాగింది.మహిళలు, పెద్దలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి మద్దతు పలికారు.ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు.వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని,ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుంటానని అభ్యర్థి ఎస్.వి.ఆర్.కె.ఆచార్యులు హామీ ఇచ్చారు.ప్రజల మధ్య నుంచి మంచి ఆదరణ లభించడంతో పాటు, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అనే నినాదాలు మార్మోగాయి. మహిళలు ప్రత్యేకంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.యువత కూడా ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ప్రచారానికి ఊపునిచ్చింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.39వ వార్డు కాంగ్రెస్ గెలుపు ఖాయమనే నమ్మకం కార్యకర్తల్లో స్పష్టంగా కనిపించింది.




# కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ బంజారా విద్యార్థులు, సేవాలాల్ సేన క్రికెట్ టోర్నమెంట్ మరియు అథ్లెటిక్స్ పోటీలను ఘనంగా ప్రారంభించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి







హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 8 న్యూస్

కాకతీయ యూనివర్సిటీ బంజారా గిరిజన విద్యార్థులందరూ విద్యతో పాటు శారీరక దృఢత్వం, వ్యాయామ విద్య ఆటలతో సోదర భావాన్ని పెంపొందించి సేవాలాల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బంజారా విద్యార్థి పాటుపడాలని వీసి ఆకాంక్షించారు. ఇంత ఘనంగా కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని క్రీడలను ఏర్పాటు చేయడంలో బంజారా విద్యార్థుల ఉత్సాహాన్ని కొనియాడారు. గిరిజన విద్యార్థులతో పాటు యూనివర్సిటీలో చదువుతున్న వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులు ఈ సేవాలాల్ టోర్నమెంట్లో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని, విద్యతో పాటు విజ్ఞానాన్ని, సోదర భావాన్ని పెంపొందించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ జాణాజజు డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్ , సైన్స్ డీన్ ప్రొఫెసర్ హనుమంతు, తెలిపారు.దాదాపు 32 విభాగాలను చెందిన విద్యార్థులు, గిరిజన సంఘం నాయకులు, సేవాలాల్ సేన ఇతర వర్గాల విద్యార్థులు సేవాలాల్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని కాకతీయ యూనివర్సిటీ బంజారా విద్యార్థులు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని చాలా ఉత్సాహంగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్న సంగతి యావత్ రాష్ట్ర బంజారా యువకులకు ఎంతో ఆదర్శవంతంగా ఉంటుందని ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని క్రీడా పోటీలను చాలా ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూనివర్సిటీ బంజారా విద్యార్థులను ముఖ్యంగా అశోక్ నాయక్ ను అతని మిత్రులను అభినందిస్తూ కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డా.రాజునాయక్ మరియు స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ ప్రొఫెసర్ వెంకయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్. రమేష్ నాయక్ , లైబ్రరీ ఇంచార్జ్ జవహర్, ప్రొఫెసర్ ఈసం నారాయణ ,హన్మకొండ సేవాలాల్ సేన అధ్యక్షుడు మురళి నాయక్ మరియు సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు పవన్ నాయక్, శ్రీను,వెంకన్న, సచిన్, శ్రీకాంత్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మండల కేంద్రంలో. దండు చెకోస్టను తనిఖీ చేసిన సీఐ



మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా

మక్తల్.నియోజకవర్గం.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు దండు చెకోపోస్ట్ను సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహన తనిఖీలు కఠినంగా నిర్వహించాలని, అక్రమ నగదు, మద్యం రవాణాపై నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

# పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులకు ఆహ్వానం

మన మహతి న్యూస్ కొత్తగూడెం డిప్లొమా ఇంజినీరింగ్ మరియు నాన్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలీసెట్--2026) నోటిఫికేషన్ విడుదలైందని కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ తెలిపారు.. 10వ తరగతి చదువుతున్న లేదా పూర్తి చేసిన విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఆన్‌లైన్ దరఖాస్తులు ఫిబ్రవరి 2 నుంచి ఏప్రిల్ 20లోగా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.కాగా, ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు రూ.500 ఫీజు గా నిర్ణయించారు. ఈ పరీక్షలు మే 13న నిర్వహించనున్నారు. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.




# పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన

**- జిల్లా వ్యాప్తంగా 3343 మంది హాజరు పేట జిల్లాను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం షేర్ కృష్ణారెడ్డి**

మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట. జిల్లా

పదవ తరగతి విద్యార్థులకు షేర్ కృష్ణారెడ్డి పారిజాత ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ కు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది.జిల్లాలోని ప్రతి మండల కేంద్రంతో పాటు అదనంగా కొన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లావ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాలలో కలిపి 3343 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో జరిగిన ఈ పరీక్షలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని విజయవంతం చేశారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఒత్తిడి లేకుండా రాణించేందుకు ఇలాంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు. 2002 నుండి రెండు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఈ పరీక్షలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు అందరి సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట జిల్లాను విద్యారంగంలో మొదటి స్థానంలో నిలబడమే లక్ష్యంగా పోటీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఎస్ఓ నాగార్జున్ రెడ్డి, జిహెచ్ఎం సురేష్ కుమార్, తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రవీందర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్,జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, రవీందర్ రెడ్డి, రామ్మోహన్,మండలాల అధ్యక్ష కార్యదర్శులు నర్సింలు,రాకేష్ రమేష్,బాబు రెడ్డి పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లోనే సేవాలాల్ మహారాజ్ విగ్రహం ప్రతిష్టించాలి: కొర్ర మోతిలాల్ నాయక్



మన మహతి న్యూస్ ఖమ్మ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో కాకుండా హైదరాబాద్ మహానగరంలో స్థలం కేటాయించి ప్రతిష్టించాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. రఘునాథపాలెం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మద్దిమడుగులో విగ్రహం ఏర్పాటు చేస్తే లంబాడ బంజారా సోదరులకు దర్శనం కష్టమవుతుందని, ప్రభుత్వం నిర్ణయాన్ని పునరాలోచించాలని కోరారు. హైదరాబాద్ నడిబొడ్డున విగ్రహ ప్రతిష్టపై 11వ తేదీలోపు నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, జిల్లా కార్యదర్శి నాగరాజు నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి దేవుల నాయక్, అభిరామ్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అమరచింత లో మంత్రి వాకిటి శ్రీహరి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ లు విస్తృతంగా ప్రచారం

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా

కాంగ్రెస్, సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని కోరిన మంత్రి వాకిటి శ్రీహరి, జాన్ వెస్లీ3 వార్డుల్లో సిపిఎం, 7 వార్డుల్లో కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తుంది -మంత్రి వాకిటి శ్రీహరి

మున్సిపాలిటీలో అభివృద్ధి కోసం రూ.180 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం- మంత్రి వాకిటి శ్రీహరి

రాబోయే మూడేళ్లలో అమరచింత అభివృద్ధికి కృషి చేస్తా- మంత్రి వాకిటి శ్రీహరి

పొరపాటు చేసి వార్డుల్లో ఓడిపోతే అభివృద్ధి ఆటంకం కలుగుతుంది- మంత్రి వాకిటి శ్రీహరి

అమరంత మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నాం -మంత్రి వాకిటి శ్రీహరి

సిపిఎం సహకారంతో మున్సిపల్ ఎన్నికల్లో గెలుస్తాం- మంత్రి వాకిటి శ్రీహరి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా పాలన చేస్తున్నాం- మంత్రి వాకిటి శ్రీహరి

ఒకప్పుడు అమరచింతను పట్టించుకున్న నాథుడు లేదు- మంత్రి వాకిటి శ్రీహరి

ఇప్పటికే అమరచింత మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతుంది మంత్రి వాకిటి శ్రీహరి



# కష్టపడి కాదు ఇష్టపడి చదవండి: గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్

**- విష్యత్తుకు పదవ తరగతి మొదటి మెట్టు..**



**మన మహతి న్యూస్ గుండాల**

గుండాల మండలం బాలికల మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కాచనపల్లి పాఠశాలను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలకు పెన్నులు బహుమతిగా ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిఈ రాజు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మధుకర్ విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యా జీవితాన్నే మార్చేస్తుంది, కావున భావి భవిష్యత్తు నిర్మాణానికి 10వ తరగతి మొదటి మెట్టు అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి 100శాతం పాస్ కావాలని ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్ అన్నారు.

# 48వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపు కోసం గడపగడప ప్రచారం



**మన మహతి న్యూస్ పాల్వంచ** కొత్తగూడెం పురపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపు కోసం గడపగడప ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి 48వ డివిజన్ బాధ్యులు లావుడ్య పూర్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ప్రచారంలో అశ్వాపురం సర్పంచ్ సదర్ లాల్, ఖదీర్, రాకేష్, భీమా, యాకయ్య, వంకుడోత్ సురేష్, మురళి, రాజేష్, వెంకటేశ్వర రావు హరీష్ తదితరులతో పాటు మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన నాయకుడు జగన్ తో - జన నాయగన్ - టీవీకే - అధినేత విజయ్





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.9**

చెన్నైలో జరిగిన జగన్ సోదరుడు సునీల్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,టీవీకే,అధినేత విజయ్ కలుసుకున్నారుఈ కార్యక్రమంలో వైఎస్ జగన్, విజయ్ పక్కపక్కనే కూర్చొని ఉన్న వీడియో విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.దీంతో జన నాయకుడితో జన నాయగన్ అంటూ అభిమానులు పోస్టులు లతో చెక్కర్లు కొడుతున్నారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు:

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్.**



**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లాలో 04 మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాద్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు.ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారినిఅనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు

# పీఆర్సీని అమలు చేయాలి టిఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్.

**- ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలి..**

**ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ విడుదల చేయాలి.**

**మన మహతి న్యూస్ టేకులపల్లి**

అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు, ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని సంఘాలతో చర్చించి సమంజసమైన ఫిట్మెంట్ 2023 జులై 1 నుండి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు.ఇటీవల మరణించిన బొర్రా రామారావు కుటుంబాన్ని పరామర్శించేందుకు బొమ్మనపల్లి వచ్చిన సందర్భంగా సంఘ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో చావ రవి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని తప్పుబట్టారు. 2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, డిఎ వాయిదాలను విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ దుర్గా భవాని మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 కి అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి డిఈఒ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ తదితర పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయడం ద్వారా విద్యా శాఖలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని కోరారు.



టెట్ మినహాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్హత మార్కులను తగ్గించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వర్లు, బి కిషోర్ సింగ్, జిల్లా కార్యదర్శి ఎం పద్మారాణి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వీరన్న, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బి లక్ష్మణ్,జిల్లా క్రీడా విభాగ జిల్లా కన్వీనర్ మంజీలాల్,మండల భాధ్యులు సత్యశ్రీ, భానుప్రియ,నాగమణి,మాన్ సింగ్,రాంచందర్,కె రాణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో జయమ్మ సంగారెడ్డిలో నిర్మలమ్మ

**కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్న తల్లీ--కూతుళ్లు.**





**సంగారెడ్డి,ఫిబ్రవరి 08,మన మహతి న్యూస్:**





మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి మరో రెండు రోజుల్లో తెరపడనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని మరింత వేగవంతం చేసింది. సంగారెడ్డిలో శనివారం నిర్వహించిన "జగ్గారెడ్డి ముఖాముఖి" సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఆదివారం ప్రచారాన్ని మరింత ముమ్మరం చేస్తూ నేతలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఆకర్షిస్తున్నారు.సంగారెడ్డిలో టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల తరపున 11, 31, 32, 33, 6వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి వార్డులో రూ.8 కోట్లతో అభివృద్ధి చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ మనస్సాక్షి మాట విని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.ఇక సదాశివపేట మున్సిపాలిటీలో జయా చైతన్య రెడ్డి 17, 18, 4, 8 వార్డులతో పాటు పలు ప్రాంతాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. జగ్గారెడ్డి ఇచ్చిన మాటపై నిలబడే నాయకుడని, ఆయన హామీలు తప్పకుండా అమలు చేస్తారని పేర్కొన్నారు. సదాశివపేటలో సర్టిఫికెట్లు ఉన్న 5,500 మందికి మాత్రమే కాకుండా ఇల్లు లేని ప్రతి పేదకూ ఇంటి స్థలాలు అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి వార్డులో రూ.8 కోట్లతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత విద్యాసంస్థల సౌకర్యాల ప్రతిపాదనలకై గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ సుడిగాలి పర్యటన

**మన మహతి న్యూస్ ఇల్లందు** ఇల్లందు, ఆళ్లపల్లి, గుండాల ఏజెన్సీ మండలాల్లోని విద్యాసంస్థల సౌకర్యాల ప్రతిపాదనల కోసం గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. కచనపల్లి క్రీడా పాఠశాల, శంభునిగూడెం, రొంపేడు, ఇల్లందు పోస్టుమెట్రిక్ హాస్టల్, బొజ్జయిగూడెం ఆశ్రమ పాఠశాలల్లో రిపేర్ పనుల సమస్యలపై వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులతో చర్చించారు.రొంపేడు, బొజ్జయిగూడెం, శంభునిగూడెం, పోస్టుమెట్రిక్ కాలేజీ హాస్టల్ భవనాలకు కిచెన్ కమ్ డైనింగ్ హాళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి ద్వారా ప్రభుత్వానికి పంపించి మంజూరుకు కృషి చేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ఇంజనీర్ రాజు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు పాల్గొన్నారు.



manamahatinews.com

సోమవారం, ఫిబ్రవరి 09, 2026

మన మహతి న్యూస్



# డివిజన్ ప్రజల రుణం తీర్చుకోలేనిది

**- కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ ఫిబ్రవరి 8:** తనపై ఎంతో నమ్మకం ఉంచి నన్ను కార్పొరేటర్ గా గెలిపించిన గచ్చిబౌలి డివిజన్ ప్రజల రుణం తీర్చుకోలేనిది, మీ ఆదరాభిమానాలు ఎప్పటికి మరువలేనివి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల బెల్లా విస్టా క్లబ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం. రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధిలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గత ఐదేళ్లుగా అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు.ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు గంగాధర్ రెడ్డి గారని అన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ కోట్ల రూపాయల నిధులు రప్పించి సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైప్‌లైన్‌ల ఏర్పాటు, వీధి దీపాల “స్ట్రీట్ లైట్స్”ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, ఫ్లైఓవర్ నిర్మాణం వంటి కీలక పనులు పూర్తి చేయడం అభినందనీయమని తెలిపారు.

కాలనీల్లో పరిశుభ్రత, రోడ్డు భద్రత, తాగునీటి సరఫరా మెరుగుదలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా తీసుకున్న చర్యలు గచ్చిబౌలి డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఓపెన్ జిమ్‌లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి పనులు ప్రజలకు నేరుగా ఉపయోగపడే కార్యక్రమాలని అన్నారు.

అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాల క్రితం తానూ కార్పొరేటర్ గా పోటీ చేసినప్పుడు తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకోసం నిరంతరం పని చేశానని, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పించడం కోసం అధికారులు, స్థానిక ఎమ్మెల్యే మేయర్, ఎంపీ, సహకారం తో డివిజన్‌లో అవసరమైన నిధులు రప్పించి, శక్తివంచన లేకుండా అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, పార్కుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, కాలనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగినట్లు వివరించారు. అలాగే మహిళలు, వృద్ధులు, యువత అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఓపెన్ జిమ్‌లు, కమ్యూనిటీ హాళ్లు, అసోసియేషన్ భవనాలు ఏర్పాటు చేయడం తనకు దక్కిన అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు.నల్లగండ్ల, గోపన్‌పల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు గోపన్‌పల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం సాధ్యమవడం తన అదృష్టమని పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీల్లో భద్రత, పరిశుభ్రత, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు.తన ఐదేళ్ల కార్పొరేటర్ పదవీకాలంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదురైనా, వాటిని అధిగమిస్తూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగానని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేశానని, దానికి దేవుడి ఆశీస్సులు, ప్రజల మద్దతు తనకు ఎల్లప్పుడూ లభించాయని అన్నారు.ఇన్నాళ్లు తన వెంట నడిచిన పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కాలనీ వాసులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా గచ్చిబౌలి డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజల ఆశీస్సులు, సహకారం ఇలాగే ఉండాలని కోరారు

## 48వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపు కోసం గడపగడప ప్రచారం

**కొత్తగూడెం** పురపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపు కోసం గడపగడప ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి 48వ డివిజన్ బాధ్యురాలు లావుడ్య పూర్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ప్రచారంలో అశ్వాపురం సర్పంచ్ సదర్ లాల్, ఖదీర్, రాకేష్, భీమా, యాకయ్య, వంకుదోత్ సురేష్, మురళి, రాజేష్ తదితరులతో పాటు అనేకమంది మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉషోదయాన ఉల్లాసంగా, ఉత్సాహంగా! – “యోగా, జుంబా డ్యాన్స్ ఫిట్‌నెస్



ఉషోదయాన ‘యోగా, జుంబా, డ్యాన్స్ ఫిట్?నెస్’ ఆద్యంతం ఉల్లాసంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. దాదాపు 2 గంటల పాటు పచ్చని ప్రకృతి ఒడిలో పచ్చిక నేలపై యోగాసనాలు, ఆకాశమే హద్దుగా జుంబా డ్యాన్స్ జోరు కొనసాగింది. ‘ఫిట్ హోగా భారత్ – 30 రోజుల హెల్త్ ఛాలెంజ్’ పేరుతో ఈటీవీ భారత్ ఆదివారం చేపట్టిన ఈ కార్యక్రమానికి బేగంపేటలోని మయూరి కార్యాలయం వేదికైంది. ఎందరో ఆరోగ్యాభిలాషులు అమితాసక్తితో ఇందులో పాల్గొని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఉదయం 6 నుంచి 8 వరకు జరిగిన ఈ ఆన్? గ్రౌండ్ ఈవెంట్‌లో ప్రముఖ వైద్య నిపుణులు సైతం పాల్గొని విలువైన సందేశాన్ని అందించారు.

‘ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎప్పటికీ మర్చిపోలేను’ అని ఓ యువతి సంతోషాన్ని పంచుకోగా, ‘జుంబా డ్యాన్స్? ప్రాక్టీస్ చేయాలన్న నా కోరిక ఇవాళ్టికి తీరింది’ అని 60 ఏళ్ల వ్యక్తి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి హెల్తీ కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని ఒకరు, హాస్పిటళ్ల చుట్టూ తిరగడం కంటే రోజూ ఇలా సమయం కేటాయిస్తే చాలంటూ మరొకరు అభిప్రాయపడ్డారు.ఈటీవీ భారత్ “30 రోజుల సంకల్పం” : ఆరోగ్యంపై కనీస అవగాహన, జీవన శైలి వ్యాధుల నియంత్రణ, మానసిక, శారీరక ఫిట్?నెస్ లక్ష్యంగా ఈటీవీ భారత్ ‘ఫిట్ హోగా భారత్ – 30 రోజుల హెల్త్ ఛాలెంజ్’ కార్యక్రమాన్ని రూపొందించింది. ‘ఫ్రీడమ్’ హెల్తీ కుకింగ్ ఆయిల్ స్పాన్సర్?గా వ్యవహరిస్తున్న ఈ హెల్తీ ప్రోగ్రామ్? జనవరి 19న ప్రారంభమైంది. నిత్యం ఆన్?లైన్?లో శిక్షణ తరగతులు కొనసాగుతుండగా, వందలాది మంది రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొంటున్నారు. ఇందులో భాగంగానే ప్రతి ఆదివారం బేగంపేటలోని మయూరి కార్యాలయంలో ఆన్? గ్రౌండ్ ఈవెంట్స్ జరుగుతున్నాయి. ఇప్పటికి రెండు సెషన్స్ పూర్తి కాగా, ఈ నెల 15, 22న ఆన్?గ్రౌండ్ మీటప్స్ కొనసాగనున్నాయి. యోగా నిపుణులు రషీదా సిధ్?పూర్వాలా, జుంబా, డ్యాన్స్ ఫిట్?నెస్ నిపుణులు విజయ తుపురానీ, వనశ్రీ శర్మ శిక్షణ ఇస్తున్నారు.ప్రశాంత వాతావరణంలో, ప్రోత్సాహక బహుమతులతో : వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతమే అయినప్పటికీ తెల్లవారుజామున ప్రశాంత వాతావరణంలో యోగా శిక్షణ కొనసాగింది. కొత్తగా, ఇప్పుడిప్పుడే యోగా నేర్చుకునే వారికి సులభమైన పద్ధతుల్లో శిక్షణ ప్రారంభించి ఆసనాలు నేర్పించారు. శరీరంలో పేరుకున్న అధిక కొలెస్ట్రాల్ తగ్గించుకోవడంపై యోగా నిపుణులు రషీదా సిధ్?పూర్వాలా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 42 ఏళ్లుగా యోగా సాధన చేస్తున్న వ్యక్తితో పాటు మొదటి రోజు యోగా సాధనకు వచ్చిన మరొకరిని అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

“ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ఈటీవీ భారత్ మంచి కార్యక్రమం చేపట్టింది. చిన్నారులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు ఇంత యాక్టివ్?గా పాల్గొనడం చాలా బాగుంది.” – డాక్టర్ రాగసుధ, గైనకాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్జుంబా డ్యాన్స్ కోలాహలం : వనశ్రీ శర్మ ఆధ్వర్యంలో జుంబాడ్యాన్స్ శిక్షణ ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఉర్రూతలూగించే సంగీతం, తేలిక పాటి అడుగులతో ప్రతి ఒక్కరూ శరీరం మొత్తాన్ని కదిలిస్తూ స్టెప్పులు వేశారు. చిన్నారులు, యువతీ యువకులు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని డ్యాన్స్ ప్రాక్టీస్ చేశారు. ఔత్సాహికులను ప్రోత్సహించేలా ఈ సందర్భంగా ముగ్గురికి బహుమతులు అందించారు. అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యంతో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఫ్రీడం ఆయిల్ బ్రాండ్ మేనేజర్ జయ్ మెహతా కోరారు.“ఇక్కడ యోగా, జుంబా డాన్స్ శిక్షణలో పాల్గొనడం చాలా ఉత్సాహంగా అనిపించింది. మా చిన్నతనంలో చేసిన సందడి గుర్తొచ్చింది. చాలా బాగా ఎంజాయ్ చేశాం. యోగా మాకు అలవాటే కానీ, ఇక్కడ అందరిలో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ హెల్త్ కోసం టైం కేటాయించాలి.” – మహిళా ఉద్యోగి, బేగంపేట

అవగాహన తప్పనిసరి : మెడికవర్ హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ రాగ సుధ మాట్లాడుతూ జీవనశైలి వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉద్యోగాల్లో ఒత్తిడి సహజమే అయినా తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని, నిత్యం యోగా, వ్యాయామాల్లో పాల్గొనాలని సూచించారు. మహిళా ఉద్యోగుల్లో సహజంగా కనిపించే రుగ్మతలను వివరిస్తూ వాటికి ఎలా అడ్డుకట్ట వేయాలో తెలిపారు. ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని వివరించారు.“నేను రెగ్యులర్?గా ఈటీవీ భారత్ ఫాలో అవుతుంటాను. ఫిట్ హోగా భారత్ ఆన్‌లైన్ సెషన్స్ చూసి ఇ

అవగాహన తప్పనిసరి : మెడికవర్ హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ రాగ సుధ మాట్లాడుతూ జీవనశైలి వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉద్యోగాల్లో ఒత్తిడి సహజమే అయినా తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని, నిత్యం యోగా, వ్యాయామాల్లో పాల్గొనాలని సూచించారు. మహిళా ఉద్యోగుల్లో సహజంగా కనిపించే రుగ్మతలను వివరిస్తూ వాటికి ఎలా అడ్డుకట్ట వేయాలో తెలిపారు. ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని వివరించారు.“నేను రెగ్యులర్?గా ఈటీవీ భారత్ ఫాలో అవుతుంటాను. ఫిట్ హోగా భారత్ ఆన్‌లైన్ సెషన్స్ చూసి ఇక్కడికి వచ్చానుక్కడికి వచ్చాను. నాలుగు గోడల మధ్య కాకుండా ఇలా ఓపెన్ గ్రౌండ్‌లో ప్రకృతి ఒడిలో యోగా, జుంబా డ్యాన్స్ ప్రాక్టీస్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది.” – సుబ్రహ్మణ్యం, ఉద్యోగి, ఆల్ ?ఇండియో రేడియోమరో రెండు ఆదివారాల్లోనూ : ‘ఫిట్ హోగా భారత్ మాకు బాగా నచ్చింది. 30 రోజుల పాటు ఆన్?లైన్? సెషన్స్ ఉచితంగా అందించడం చక్కని అవకాశం. రోజూ ఆన్?లైన్? క్లాసులతో పాటు గ్రౌండ్ ఈవెంట్లో నేరుగా పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉంది’ అని పలువురు పేర్కొన్నారు. మరో రెండు ఆదివారాల్లో నిర్వహించే ఈవెంట్లకు కూడా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి హాజరవుతామని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరుతూ బీపీ, షుగర్? లాంటి దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న తమకు ఈ అవకాశం కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు.మళ్లీ ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఈటీవీ భారత్ ఫిట్ హోగా భారత్ ఆన్ గ్రౌండ్ ఫిట్‌నెస్ కార్యక్రమాలు మరో రెండు ఆదివారాలు (ఫిబ్రవరి 15, 22) కొనసాగనున్నాయి.వేదిక : మయూరి ఆఫీస్, బేగంపేట (తాజ్ వివాంతా ముందు, హెచ్‌పీఎస్ స్కూల్ ఎదురుగా)అందరికీ ఉచితం : ఈ 30 రోజుల హెల్త్ సంకల్పంలో ప్రతి ఒక్కరూ పాల్గొనే అవకాశాన్ని ఈటీవీ భారత్ కల్పిస్తోంది. ఆన్?లైన్? సెషన్స్ కోసం హ్ట్ట్ప్జూం://఩఩఩.వ్జఎత్త్ఘుతీఫ్.ఎశీఎ/టఱ-ప్ట్రశీస్త్రుఘ-ఎత్త్ఘుతీఫ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలి. గ్రౌండ్? ఈవెంట్లలో వారు నేరుగా సకాలంలో హాజరై పేరు నమోదు చేసుకోవచ్చు.

# తిరువూరులో ఉచిత మెడికల్ క్యాంపు – జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ రేగళ్ల అనిత

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.9**నడిం తిరువూరు పిఏసిఎస్ మరియు ఐసిఎంఎస్ వారి ఆధ్వర్యంలో జడ్పీ హై స్కూల్ నందు నిర్వహిస్తున్న ఉచిత మెగా మెడికల్ క్యాంప్.నడిం తిరువూరు పిఎసిఎస్ ఛైర్మన్ కంచి రఘు ప్రవీణ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా మెడికల్ క్యాంప్ఉచిత మెడికల్ క్యాంప్ ను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన.ఏఎంసీ చైర్మన్ రేగళ్ల లక్ష్మీ అనిత అనంతరం.సెంటిని,మాన్వీ హాస్పిటల్స్ వైద్య బృందం వారిచే కొనసాగిన ఈ వైద్య శిబిరంలోభారీసంఖ్యలో ప్రజలు వైద్య సదుపాయాలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ తాళ్లూరి రామారావు,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాస్,టిడిపి సీనియర్ నాయకులు రేగళ్ల వీరారెడ్డి, కౌన్సిలర్ నాళ్ళ సురేంద్ర, తిరువూరు మండల టిడిపి అధ్యక్షుడు దుబ్బాక వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు లింగినేని సుధాకర్,కౌన్సిలర్ మూడు దురారావు,పరిసే రామలింగేస్వరావు,జిడిమల్ల సత్యవతి,పర్వతం శ్రీనివాసరావు, డాక్టర్ నవీన్ మరియు ప్రముఖ డాక్టర్స్ పాల్గొన్నారు.



# సర్పంచ్ లు..బంజారా సంస్కృతిని... ప్రపంచానికి చాటి చెప్పాలి

**- తెలంగాణ గోర్ సిక్వాడి రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్..**

**- గోర్ సేన, గోర్ సిక్వాడి ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు ఘన సన్మానం..**



**న్యూ శాయంపేట, ఫిబ్రవరి 8 మహతి న్యూస్ ప్రతినిధి:-** ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్లు ఘోర సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విధంగా పనిచేస్తూ.. జాతి చరిత్రను ప్రపంచానికి చాటేలా ఉండాలని గోర్ సిక్వాడి రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్ అన్నారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో.. ఇటీవల వరంగల్ జిల్లాలో ఎన్నిక కాబడిన సర్పంచ్ లు 121 మంది ని, ఉపసర్పంచ్,కార్యదర్శులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోర్ బంజారా కు చెందిన సర్పంచ్ ఉప సర్పంచ్లు బంజారా జాతిని.. మన సంస్కృతి సంప్రదాయాలను.. ప్రపంచానికి చాటిని చెప్పాలా కృషి చేయాలి అన్నారు. ఐదేళ్లపాటు.. సర్పంచ్ లే గ్రామ మొదటి పౌరులని.. అధికారుల సహాయంతో.. తండాలను గుడాలను అభివృద్ధి చేసుకోవాలని, సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా తండాలలో.. సేవాలాల్ మహారాజ్ జయంతి, శీతల పండుగ తీజ్ పండుగలను ఘనంగా నిర్వహించాలని.. సెలవు తెలంగాణ రాష్ట్రంలో సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హాసాభి హాట్యా నాయక్, రాయిసిన అధ్యక్షులు మల్సూర్ నాయక్, విచారి దళ్ అధ్యక్షులు పరశురాం, మీడియా వింగ్ అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్, గోర్ సిక్వాడి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ నుండి రాము నాయక్, రాగ్య నాయక్, వాలియా నాయక్ మహేశ్వర రాథోడ్, గోర్ సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మహేందర్ నాయక్, రామ్ దాన్ నాయక్,మాలోతు నాను నాయక్, బానోతు వెంకన్న నాయక్ కార్యదర్శులు యాకుబ్ నాయక్,సాయిరాం, ధర్మాణి బాయి కమిటీ, రాణి బాయి, సోనాబాయి, స్వర్ణభాయి సర్పంచులు ఉప సర్పంచ్లు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు...


# మరణించిన రాజ్ కుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆకలి అందరి గ్రూపు సేవలు ప్రశంసనీయం

**మన మహతి ప్రతినిధి భ్రమరాంబ నాగోల్ వంచ న్యూస్:ఫిబ్రవరి 9** ఆకలి అందరిదీ గ్రూప్ సేవలు ప్రశంసనీయం.ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్ఆకలి అందరిదీ గ్రూప్ సేవలు ప్రశంసనీయం అని నాగులవంచ గ్రామ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్ ఉద్ఘాటించారు.చింతకాని మండల కేంద్రంలోని నాగులవంచ గ్రామంలో గ్రామ పంచాయతీ నందు వర్కర్ గా పని చేస్తూ ఇటీవల కొన్ని అనివార్యకారణాల రీత్యా మరణించిన విషయం విదితమే.ఈ క్రమంలో గ్రూప్ సభ్యులు కూడా అయిన రాజ్కుమార్ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని వారి కుటుంబానికి ఏదైనా సహాయం అందించాలని కొంత మంది సభ్యులు గత నెల గ్రూప్ దృష్టికి తీసుకు వెళ్లగా,అందుకు స్పందించిన గ్రూప్ సభ్యులు 3.నెలలకు సరిపడ నిత్యావసర వస్తువులను ఉప సర్పంచ్ చేతుల మీదుగా వారి కుటుంబానికి



అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి అందరిదీ గ్రూప్ ఇలాగే దిన దినం ప్రవర్ధమానమవ్వాలని,ఇలాంటి కార్యక్రమాల్లో మమ్ములను భాగస్వామ్యులుగా చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని,భవిష్యత్తులో గ్రూపునకు గానీ,రాజ్కుమార్ కుటుంబ సభ్యులకు గానీమా వంతు సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు రాజ్కుమార్ గ్రూప్ నకు అందించిన సేవలను బాధాతప్త హృదయాలతో నెమరువేసుకోవడం జరిగింది.సహాయం అందుకున్న రాజ్కుమార్ సతీమణి మంద.రోజా మాట్లాడుతూ గ్రూప్ సభ్యులు అందించిన సహాయ సహకారాలను,తోడ్పాటును ఎప్పటికీ మరువలేనని,ఇందుకు గ్రూపుకు రుణపడి ఉంటానని, ఈ సందర్భంగా వారికి ధన్యవాదములు తెలపడం జరిగింది.అంతే కాకుండా గ్రూప్నకు తన భర్త అందించిన సేవలను ఇకపై తాను అందిస్తానని,తన వంతు సహాయం ప్రతి నెల అందిస్తానని తెలపడం కొసమెరుపు.ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# సంఘ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు పదవీ విరమణ చేస్తా




**న్యూఢిల్లీ:** రాష్ట్రీయ స్వయం సేవక్? సంఘ్? (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ తన రిటైర్మెంట్? గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా తన పనిని కొనసాగించాలని, సంఘ్ తనను కోరిందని ఆయన పేర్కొన్నారు. అయితే, సంస్థ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు తాను ఆ పదవి నుంచి వైదొలుగుతానని ఆయన స్పష్టం చేశారు. సంఘ్ అధిపతిగా ఉండే వ్యక్తి కులంతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ హిందువే అయి ఉంటారని, ఈ అత్యున్నత పదవికి అందుబాటులో ఉన్న ఉత్తమ అభ్యర్థిని ఎంపిక చేస్తారని ఆయన పేర్కొన్నారు. =ూా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబయిలో 'సంఘ్ ప్రస్థానానికి వందేళ్లు-నూతన దిగంతాలు అనే 2 రోజుల కార్యక్రమంలో భాగవత్ ప్రసంగించారు."నాకు 75 ఏళ్లు నిండాయి. ఈ విషయాన్ని ఆర్ఎస్ఎస్‌కు తెలియజేశాను. కానీ సంస్థ నన్ను పనిని కొనసాగించమని కోరింది. సంఘ్? ఎప్పుడు పదవి నుంచి వైదొలగమని అడిగితే అప్పుడు నేను వైదొలుగుతాను. కానీ పని నుంచి విరమణ మాత్రం ఎప్పటికీ ఉండదు. ఆర్ఎస్ఎస్ చీఫ్ పదవికి ఎన్నికలు ఉండవు. రీజినల్, డివిజనల్ అధిపతులు సర్‌సంఘ్‌చాలక్‌ను నియమిస్తారు సాధారణంగా 75 ఏళ్లు నిండిన తర్వాత ఎలాంటి పదవిలో లేకుండా´ని చేయాలని అంటారు."--మోహన్ భాగవత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్హక్కుల కోసం అక్కడి హిందువులు పోరాడితే మద్దతు ఇస్తాం: ఆర్ఎస్ఎఎబంగ్లాదేశ్‌లో హిందువులు సహా మైనార్టీలపై దాడులు జరుగుతున్న వేళ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో దాదాపు కోటిన్నర మంది హిందువులు ఉన్నారని, వారంతా అక్కడే ఉండి పోరాటం చేయాలనుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ వారికి సాయం చేస్తారని అన్నారు.దేశ జనాభాలో మార్పులపై గత ప్రభుత్వాలు అంతగా పనిచేయాలేదు: ఆర్ఎస్ఎస్గత ప్రభుత్వాలు దేశ జనాభాలో వచ్చిన మార్పులపై ఆశించినంతగా పనిచేయలేదని విమర్శించారు. జననాల రేటు, అక్రమ వలసలు ఆ మార్పు వెనుక ప్రధాన కారణమని =ూా చీఫ్ అన్నారు. ఇప్పటి ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తోందని కితాబునిచ్చారు."చొరబాట్ల విషయంలో ప్రభుత్వం చాలా చేయాలి. గుర్తించి, వెనక్కి పంపటం చేయాలి. ఇంతవరకు చేసేవారు కాదు. ఇప్పుడు మొదలైంది. క్రమంగా పెరుగుతుంది. జనగణన, ఎస్ఐఆర్‌లో దొరికిపోతారు. భారత పౌరులు కానీవారిని ఆ ప్రక్రియలో తొలగిస్తారు. కానీ చొరబాటుదారులను మనం గుర్తించవచ్చు. వారి భాషను చూసి గుర్తించవచ్చు. అతడు విదేశీయుడిని మాకు అనిపిస్తోంది, దర్యాప్తు చేయాలని పోలీసులకు చెప్పండి. విదేశీయులకు ఉద్యోగాలివ్వం. ముస్లిం అయినా మనదేశం వారికే ఇస్తాం."మోహన్ భాగవత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్అమెరికా వాణిజ్య ఒప్పందంతో దేశం నష్టపోకుండా చూడాలన్న =ూా చీఫ్=ూాలో కుల వివక్షకు తావు లేదని, ఏ కులం వారైనా =ూా చీఫ్ కావచ్చన్నారు మోహన్ భాగవత్?. విభేదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరినీ పరిగణలోకి తీసుకొని ఉమ్మడి పౌరస్మృతి రూపొందించాలన్నారు. అమెరికా వాణిజ్య ఒప్పందంతో దేశం నష్టపోకుండా చూడాలని =ూా చీఫ్ సూచించారు.వీరసావర్కర్‌కు భారతరత్న ఇస్తే అవార్డ్ ప్రతిష్ట పెరుగుతుంది : ఆర్ఎస్ఎస్వీర సావర్కర్‌కు భారతరత్న ఇస్తే అవార్డ్ ప్రతిష్ట మరింత పెరుగుతుందన్నారు. సిద్ధాంతపరమైన విధానాలకు కట్టుబడి ఉండటంతోపాటు వాలంటీర్ల కృషి వల్ల సంఘ్‌కు మంచి రోజులు వచ్చాయని మోహన్ భాగవత్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రచారం చేయడం సంఘ్ పని కాదని, సంస్కారాలను పెంపొందించడమేనని చెప్పుకొచ్చారు.

## అది మాకు చిన్న సంఖ్య- అమెరికా నుంచి రూ.45లక్షల కోట్ల సరుకులను కొనడం సమస్యే కాదు : గోయల్



రానున్న ఐదేళ్లలో అమెరికా నుంచి రూ.45.29 లక్షల కోట్లు (500 బిలియన్ డాలర్లు) విలువైన వస్తు, ఉత్పత్తులను కొనడం అనేది భారత్‌కు సమస్యే కాదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ స్పష్టం చేశారు. వాస్తవానికి అది చాలా చిన్న సంఖ్య అని, అమెరికాకు రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు) గిరాకీని అందించే సామర్థ్యం వికసిస్తున్న భారత ఆర్థిక వ్యవస్థకు ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఏటా వివిధ ప్రపంచ దేశాల నుంచి రూ.27.17 లక్షల కోట్లు (300 బిలియన్ డాలర్లు) విలువైన వస్తు, ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుంటోందని పీయుష్ గోయల్ చెప్పారు.భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్తున్న ఈ ఆర్డర్ల విలువ రానున్న ఐదేళ్లలో రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు)కు పెరుగుతుందని తాను అమెరికా వాణిజ్య శాఖ మంత్రి, అధికార వర్గాలకు వివరించానని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ అమెరికా వస్తు,ఉత్పత్తులు సరైన ధరలకు లభిస్తే, ఈ ఆర్డర్లన్నీ వాటి వైపుగా మళ్లుతాయని చెప్పానన్నారు. తాజాగా ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత్ - అమెరికా ట్రేడ్ డీల్ చర్చలతో ముడిపడిన కీలక వివరాలను పీయుష్ గోయల్ వెల్లడించారు.

# 13సార్లు భారత్‌కు పాక్ ఏజెంట్- కాంగ్రెస్ ఎంపీ, ఆయన భార్యతో సన్నిహిత సంబంధాలు



**అసోం:** కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సతీమణి ఎలిజబెత్ గొగోయ్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయంటూ అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచ వేదికలపై భారత్‌ను విమర్శించే పాక్ జాతీయుడు అలీ తౌఖీర్ షేక్‌తో ఆమెకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఏజెంట్ 2010-13 మధ్యకాలంలో 13 సార్లు భారత్‌కు వచ్చాడని, ప్రపంచవ్యాప్తంగా అతడు భారత వ్యతిరేక ప్రచారం చేశాడని పేర్కొన్నారు. ఆదివారం గువాహటిలో జరిగిన మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'పాకిస్థానీ ఏజెంట్ అలీతో గౌరవ్ గొగొయ్, ఆయన సతీమణి, బ్రిటన్ పౌరురాలైన ఎలిజబెత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2011లో అమెరికా నుంచి పాకిస్థాన్‌కు వెళ్లింది. అక్కడ పాక్ సంస్థ ఆమెకు ఉద్యోగం ఇచ్చింది. ఆ తర్వాత భారత్‌కు బదిలీ చేసింది. ఆమె జీతాన్ని అలీ చెల్లించాడు. ఎలిజబెత్ భారత్?లోని ఒక సంస్థలో పనిచేస్తూ దేశానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి పాకిస్థాన్?కు చేరవేశారు. ఆమె భారత్‌లోని రెండు సంస్థల్లో పనిచేస్తున్న సమయంలో తొమ్మిది సార్లు పాక్?కు వెళ్లిందని అన్నారు' అని హిమంత బిశ్వ శర్మ తెలిపారు.ఆ చిత్రం ఫొటోషాప్ అనుకున్నా : బిశ్వ శర్మఅలీ తౌఖీర్ షేక్ 2010 నుంచి 2013 మధ్య కనీసం 13 సార్లు భారత్‌ను సందర్శించారని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. ప్రధాని మోదీ అధికారం చేపట్టాక అలీ తౌకీర్ షేక్ భారత్‌కు రావటం మానేసినట్లు తెలిపారు. పాకిస్థాన్‌కు చెందిన ఉన్నతస్థాయి బృందాలతో కలిసి అలీ తౌఖీర్ షేక్, భారత పర్యటనకు వచ్చేవాడని చెప్పారు.'నేను సింగపూర్‌లో ఉన్నప్పుడు ఎంపీ గౌరవ్ గొగోయ్, కొంతమంది యువకులను పాకిస్థాన్ దౌత్య కార్యాలయానికి తీసుకెళ్తున్న ఫొటో వైరల్ అయింది. అప్పట్లో అబ్దుల్ బసిత్ భారత్‌లో పాకిస్థాన్ హై కమిషనర్‌గా ఉన్నారు. ఒక విధంగా గొగోయ్ పాకిస్థాన్‌ను చట్టబద్ధం చేయడానికి ప్రయత్నించారు. ఈ విధంగా మరే కాంగ్రెస్ నేత కూడా పాకిస్థాన్?కు ప్రతినిధి బృందంతో వెళ్లినట్టు నాకు తెలియదు. మొదట ఈ చిత్రాన్ని ఫొటోషాప్ అనుకున్నా. కానీ కాంగ్రెస్ నేతలు దాన్ని సమర్థించడంతో నిజమని అర్థమైంది. అందుకే పూర్తి దర్యాప్తును ప్రారంభించాం' అని అసోం సీఎం అన్నారు.గౌరవ్ రహస్యంగా పాకిస్థాన్?కు : బిశ్వ శర్మగౌరవ్ గొగోయ్ తన వివాహానికి ముందు 2013లో రహస్యంగా పాకిస్థాన్ వెళ్లారని హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. ఆ సమయంలో ఆయన అసోం సీఎం నివాసంలో ఉండేవారని అన్నారు. లాహోర్‌కు మాత్రమే వెళ్లేందుకు వీసా జారీ అయినప్పటికీ ఇస్లామాబాద్, కరాచీ సందర్శిం చినట్లు తెలిపారు. ఈ పర్యటన గురించి అసోం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెప్పారు. తాను బస చేసిన 10 రోజుల పాటు డిజిటల్ ప్రపంచానికి దూరంగా ఉన్నారని ఆరోపిం చారు. అక్కడ ఆయనకు ఏదో రకమైన శిక్షణ ఇచ్చారని అనుమానిస్తున్నామని అన్నారు. ఆ పర్యటన తర్వాత ఆయన పార్లమెంటులో రక్షణ పరికరాలు, అణు విద్యుత్ ప్లాంట్లపై ప్రశ్నలు అడిగినట్లు పేర్కొన్నారు.

## కూలిన ప్రైవేట్ విమానం కెప్టెన్, ట్రైనీ పైలట్‌కు గాయాలు




**బెంగళూరు:** ప్రైవేట్ శిక్షణ విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో అది కూలిపోయింది. ఆ విమానంలోని కెప్టెన్, ట్రైనీ పైలట్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. (జూతీఱఙఖవ ఖఱతీషతీఖుట్ షతీఖుంష్త్రవం) కర్ణాటకలోని విజయపుర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన ఒక ప్రైవేట్ శిక్షణా విమానం కలబురగి నుండి బెళగావికి వెళ్తున్నది.కాగా, ఆకాశంలో ఎగురుతుండగా ఆ ట్రైనీ విమానం ఇంజిన్‌లో సమస్య వచ్చింది. ఈ నేపథ్యంలో మంగళూరు గ్రామంలోని పొలంలో అది కూలిపోయింది. ఆ విమానంలో ఉన్న కెప్టెన్, ట్రైనీ పైలట్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాబలేశ్వర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన జరిగింది. ఈ నేపథ్యంలో ఆ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదంపై వివరాలు సేకరించారు. ఏవియేషన్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎప్‌స్టీన్‌ను ఆయన ఎప్పుడూ కలవలేదు.. దలైలామా కార్యాలయం ఖండన



**న్యూఢిల్లీ:** లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా (ఖుశ్రీఖుఱ ాఖుఖు)కు సంబంధాలు ఉన్నాయంటూ మీడియాలో వస్తున్న వార్తలు, సోషల్ మిడియా పోస్టులను ఆయన కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ఎప్‌స్టీన్‌ను దలైలామా ఎప్పుడూ కలవలేదని, ఆయన తరఫున మరెవరూ కూడా ఎప్‌స్టీన్‌తో సమావేశమయ్యేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపింది.'ఎప్‌స్టీన్ ఫైల్స్'లోని వివరాలు బహిర్గతం కావడం అమెరికాలో సంచలనమవుతోంది. పిల్లల లైంగిక వేధింపుల నిందితుడు, సీరియల్ రేపిస్ట్ ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయంటూ వివిధ దేశాల్లోని పలువురు సెలబ్రెటీలు, రాజకీయ నేతలు, ఉన్నత స్థాయి వ్యక్తుల పేర్లు బహిర్గతమవుతున్నాయి. ఈ క్రమంలో దలైలామా పేరు కూడా ప్రస్తావనకు రావడంతో ఆయన కార్యాలయం వెంటనే ఖండించింది. ఎప్‌స్టీన్‌ను దలైలామా కలవడం కానీ, మరొకరిని కలుసుకునేందుకు అనుమ తించడం కానీ ఎప్పుడూ జరగలేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది.అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఇటీవల జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు చెందిన 30 లక్షలకు పైగా ఫైళ్లు విడుదల చేసింది. అందులో 2,000కు పైగా వీడియోలు, సుమారు లక్షా ఎనభై వేల ఫోటోలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మైక్రోసాఫ్ట్ సహ-వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, బిలియనీర్ ఎలాన్ మస్క్ వంటి పలువురి పేర్లు కూడా ఉన్నాయి. పేరు ఉన్నంత మాత్రాన తప్పు చేసినట్టు కాదని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ పేర్లలో దలాలైమా పేరు కూడా ఉండటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.ఎవరీ ఎప్‌స్టీన్జెఫ్రీ ఎప్‌స్టీన్ అమెరికాకు చెందిన ఫైనాన్షియర్. లైంగిక నేరాల దోషి. పెట్టుబడులు, ఫైనాన్షియల్ మేనేజిమెంట్ ద్వారా భారీగా సంపద కూడబెట్టాడు. హై-ప్రొఫైల్ క్లయింట్‌లకు పనిచేసేవాడు. బాలికలు, యువతులపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా కేసుల్లో దోషిగా తేలడంతో 2008లో ఫ్లోరిడాలో తొలిసారి ఆయన జైలుకు వెళ్లాడు. 2019లో ఫెడరల్ దర్యాప్తులో తిరిగి అరెస్టయ్యాడు. అయితే విచారణలో ఉండగానే జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించాడు.

## బంగ్లాదేశ్‌లో దారుణం కస్టడీలో హిందూ నాయకుడి మృతి



**బంగ్లాదేశ్ :**బంగ్లాదేశ్‌లో మైనార్టీలకు రక్షణ లేకుండాపోతోంది. అక్కడ నివసించే మైనార్టీ వర్గం హిందువులు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అనేక మంది హిందువులు హత్యకు గురయ్యారు. ఈ క్రమంలో అక్కడి దారుణ పరిస్థితులకు సంబంధించి మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. అవామీ లీగ్‌కు చెందిన మాజీ నాయకుడు కస్టడీలో మరణించాడు. విద్యావేత్త, పార్లమెంటేరియన్, మాజీ మంత్రి అయిన రమేషన్ చంద్రసేన్ (86) గత 18 నెలలుగా జైల్లోనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది. ఇదే సమయంలో తన ఆరోగ్యం బాగాలేదని, బలహీనంగా మారుతున్నానని బెయిల్ మంజూరు చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. కానీ, కోర్టులు మాత్రం చంద్రసేన్‌కు బెయిల్ ఇవ్వలేదు.చంద్రసేన్ దాదాపు 18 నెలలుగా జైల్లో ఉన్నప్పటికీ.. అక్కడి ప్రజలకు ఆయనపై అభిమానం తగ్గలేదు. ఆయనకు మద్దతుగా పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రసేనం, రాజకీయాల్లో కొన్ని దశాబ్దాలుగా సేవలు అందించారు. 18 నెలల కిందట ఓ అల్లరిమూక ఆయనపై దాడి చేసింది. ఆ సమయంలో పోలీసులు దాడి చేసిన వారిని కాకుండా చంద్రసేన్‌నే అదుపులోకి తీసుకున్నారని కుటుంబసభ్యులు తెలిపారు. అరెస్ట్‌కు గల కారణాలూ సరిగ్గా వెల్లడించలేదని పేర్కొన్నారు. ఇక నాటి నుంచి ఆయన జైల్లోనే ఉన్నారు. ఒక కేసు తర్వాత మరో కేసును చంద్రసేన్‌పై బనాయిస్తూనే వచ్చారని కుటుంబసభ్యులు ఆరోపించారు.ఏ కేసులో అయినా బెయిల్‌పై బయటకు వస్తారనుకుంటే వెంటనే మరో కేసును మోపుతున్నారన్నారంటూ ఆవేదన చెందారు. ఇటీవల సేన్ ఆరోగ్య స్థితి బాగా క్షీణించడంతో చికిత్స తప్పని సరైంది.

# జమ్ముకశ్మీర్ బడ్జెట్‌ను విమర్శించిన బీజేపీ ఎమ్మెల్యే



**శ్రీనగర్:** కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్ బడ్జెట్‌ను కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణా తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీలో తొలిసారి ప్రసంగించిన ఆమె బడ్జెట్‌లోని లోటుపాట్లను ఎత్తిచూపారు. సీఎం ఒమర్ అబ్దుల్లాకు చెందిన అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎమ్మెల్యేలతో సహా ఇతర పార్టీల సభ్యులు ఆమెను ప్రశంసించారు. ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శుక్రవారం జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో రూ. 1.13 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.కాగా, గతంలో ఎన్సీ సీనియర్ నేత అయిన దేవేందర్ సింగ్ రాణా, సీఎం ఒమర్ అబ్దుల్లాకుఅత్యంత సన్నిహితుడు. 2024 అక్టోబర్‌లో జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్సీకి ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో నగ్రోటా నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా దేవేందర్ సింగ్ రాణా గెలిచారు. అయితే కొన్ని నెలలకే ఆయన మరణించారు. ఈ నేపథ్యంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన కుమార్తె దేవయాని రాణా బీజేపీ తరుపున పోటీ చేసింది. ఎన్సీ పెద్దగా పోటీ ఇవ్వకపోవడంతో ఆమె గెలిచింది.మరోవైపు శనివారం జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. దీంతో అసెంబ్లీకి తొలిసారి ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణా తొలిసారి మాట్లాడారు. ఆమె తొలి ప్రసంగాన్ని ప్రోత్సహించాలని స్పీకర్ అబ్దుల్ రహీమ్ రథర్ సభ్యులను కోరారు. ఈ నేపథ్యంలో దేవయాని రాణా సుమారు 12 నిమిషాల ప్రసంగాన్ని సభ నిశ్శబ్దంగా ఆలకించింది.కాగా, కీలక రంగాల్లో బడ్జెట్ కేటాయింపులను ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం తగ్గించడంపై దేవయాని తీవ్రంగా విమర్శించారు. విపత్తు నిర్వహణ, సహాయక చర్యల కోసం కేటాయింపులను సగానికిపైగా తగ్గించడాన్ని తప్పుపట్టారు. విద్యా బడ్జెట్‌ను తగ్గిస్తే స్కూల్స్ మూసివేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుడు ఒక పేద బిడ్డ ఎలా అభివృద్ధి చెందుతాడని ఆమె ప్రశ్నించారు. సంక్షేమ పథకాలపై ప్రభుత్వ విధానపర లోపాలను ఎత్తిచూపారు.అయితే బీజేపీ యువ ఎమ్మెల్యే దేవయాని రాణా బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు చేసినప్పటికీ, ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించినప్పటికీ అధికార ఎన్సీతో సహా ఇతర పార్టీల సభ్యులంతా ఆమెను ప్రశంసించారు. బల్లలు చరిచి దేవయాని తొలి ప్రసంగాన్ని అభినందించారు.

## స్వర్ణగిరి ఎక్స్‌ప్రెస్‌లో మంటలు పరుగులు తీసిన జనం



**రాజస్థాన్** రాజస్థాన్దే శంలో ప్రతిరోజూ లక్షల మంది రైళ్లలో ప్రయాణిస్తుంటారు. రైల్వేలు తక్కువ ఖర్చు, సురక్షితమైన రవాణా వ్యవస్థ. అందుకే సామాన్యుల నుంచి సంపన్నుల వరకు రైల్వే ప్రయాణం చేయడానికి ఇష్టపడతారు. కానీ, గత కొంత కాలంగా వరుస రైలు ప్రమాదాలు(ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా స్వర్ణగిరి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో మంటలు అంటుకున్నాయి.ఆదివారం ఉదయం రాజస్థాన్లోని జైసల్మేర్ జిల్లాలోని జేతా-చందన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఢిల్లీ నుంచి వస్తున్న స్వర్ణగిరి ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు దట్టమైన పొగను గమనించి కేకలు వేయడంతో లోకో పైలట్( అప్రమత్తమై రైలును వెంటనే నిలిపివేశారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. రైలు ఆగగానే ప్రయాణికులు భయంతో బయటకు పరుగులు తీశారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com